ప్రమాదాలను నివారించాలి

- సైబర్ నేరాల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

వనపర్తి టౌన్, జనవరి 27: రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణాలు కాపాడుదామని ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ సైబర్ నేరాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ప్రాపర్టీ కేసుల్లో ఎటువంటి జాప్యం లేకుండా కేసులు నమోదు చేయాలని సూచించారు. డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో జిల్లా ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోను ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్‌లు, దాబాల్లో పనిచేసే వారికి, యువత, గ్రామస్తులకు ఫస్ట్‌ఎయిడ్, సీపీఆర్‌పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 11 బ్లాక్ స్పాట్స్ గుర్తిచడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలను నివారించేందుకు పంచాయతీరాజ్, రోడ్డు భవనాల శాఖలతో సమన్వయ చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని, విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని అధికా రులకు సూచించారు. బ్లూకోర్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐలు రత్నం, మధుసూదన్, ఎస్సైలు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

సిబ్బందికి అభినందనలు

జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు కనబర్చిన సిబ్బందిని ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి శనివారం బ్యాడ్జిలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా పతకాలు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సేవా పతకాన్నిఅం దజేస్తున్న ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బండ్ల పరామర్శ


విష్ణువర్ధన్‌రెడ్డిమృతదేహంపైపూ లమాల వేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్, జనవరి 27: మండలంలోని పూడూరు, చెనుగోనిపల్లి గ్రామాల్లో గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, బోయ రామన్న కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రెహమాన్ తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

పల్లి ఆయిల్ మిల్‌ను ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎమ్మార్

మదనాపురం, జనవరి 27 : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో శోభ ఏర్పాటు చేసిన పల్లి ఆయిల్ మిల్‌ను ఆయన అడిషనల్ కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న తరహా పరిశ్రమల బ లోపేతం కోసం అమలు చేస్తున్న పథకాలు, మహి ళా సంఘాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో నర్సింహులు, ఎంపీపీ పద్మావతి, ఏపీడీ రేణుకదేవి, ఏపీఎం కృష్ణవేణి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, నాయకులు గోపిస్వామి, రాఘవేంద్ర, జగదీశ్, రామకృష్ణ, కోటేశ్, కృష్ణ, మహేశ్, మహదేవన్‌గౌడ్, హనుమాన్ రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కొత్తకోట, జనవరి 27: మండలలోని పాలెం గ్రామానికి చెందిన అజ్జకొల్లు వెంకట్‌రెడ్డి గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి శనివారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే షిరిడీ యాత్రలో మృతి చెందిన కొత్తకోట పట్టణానికి చెందిన వసుద, శ్రీమాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మార్సీ భవనం వద్ద టీఎస్ పీఆర్టీయూ డైరీని ఆవిష్కరించారు. ఆయన వెంట కృష్ణారెడ్డి, ప్రశాంత్, నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సూర శేఖర్, లక్ష్మయ్య, సునీల్‌కుమార్, సత్యనారాయణ, నిర్మలాదేవి, గోపాల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వార్డు సభ్యులు, పారిశుధ్య కార్మికులకు సన్మానం


మేకలసోంపల్లిలో పారిశుధ్యకా ర్మికులనుస న్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

మల్దకల్, జనవరి 27 : మండలంలోని మేకలసోంపల్లిలో శనివారం సర్పంచ్ సత్యమ్మ, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామకార్యదర్శి, ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదేండ్ల తమ పదవి కాలంలో అన్ని విధాలుగా సహకరించి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో గ్రామంలో ఏన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ నెల 31న తమ పదవీ కాలం ముగుస్తున్నందు వల్ల గ్రామంలోని పారిశుధ్య కార్మికులు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులను సన్మానించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ప్రజలందరూ ఇప్పటి లాగే గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆనంతరం గ్రామ మాజీ ఎంపీటీసీ రమేశ్‌రెడ్డి, గ్రామ పెద్దలు సర్పంచ్ సత్యమ్మ, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి దపంతులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కూటీపై అయోధ్యకు బయలు దేరిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి

గద్వాలటౌన్, జనవరి 27 : అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఆనంద్ శనివారం స్కూటీపై గద్వాల నుంచి బయలుదేరాడు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడు కొలువుదీరగా.. తన సంకల్పం నెరవేరిందన్నారు. అందుకుగానూ స్కూటీ యాత్ర చేపట్టానన్నారు. యావత్తు భారతావనిపై రామచంద్రుడి దయ ఉంటుందన్నారు. ఆనంద్ వెంట సహాయకుడిగా మద్దెలబండ గ్రామానికి చెందిన నాగరాజు వెళ్లారు.

అయోధ్యకు యాత్ర చేపట్టిన ఆనంద్

మహిళా సాధికారతతోనే మెరుగైన సమాజం

- ప్రధాన న్యాయమూర్తి రజిని

వనపర్తి టౌన్, జనవరి 27: మహిళా సాధికారతతోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని వనపర్తి సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వీ.రజిని అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని నాగవరం సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళా హక్కుల సాధనకు ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. వరకట్న నిషేధ చట్టం, బాల్యవివాహ చట్టం, గృహహింస చట్టం, ఫోక్సో తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవ అందుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయ కౌన్సిల్ సభ్యులు జి.ఉత్తరయ్య, కృష్ణయ్య, నరేందర్ బాబు, ప్రిన్సిపాల్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అవగాహనస దస్సులో మాట్లాడుతున్ననా్యయమూర్తి రజిని

బాధిత కుటుంబాలకు పరామర్శ

కొత్తకోట, జనవరి 27: మండలంలోని కానాయపల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు డాక్యానాయక్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తిరుపతిలో గుండెపోటుతో మృతి చెందిన కానా యపల్లి గ్రామానికి చెందిన తోట నర్సింహ, అలాగే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పట్టణంలోని వసుద, శ్రీమాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీడీసీ విశ్వేశ్వర్, వడ్డెశ్రీనివాసులు, అయ్యన్న తదితరులు ఉన్నారు.


చిన్న నర్సింహ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

జూనియర్, డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని మంత్రికి వినతి

రాజోళి, జనవరి 27: మండల కేంద్రంలో విద్యార్థుల పైచదువులకు సహకరిస్తూ జూనియర్, డిగ్రీ కళాశాలు మంజూరు చేయాలని కాలేజీ సాధన సమితి సభ్యులు వైద్య, ఆర్యోగశాఖ మంత్రి రాజనర్సింహంకు వినతి పత్రం సమర్పించారు. కొన్నేండ్లుగా విద్యార్థులకు కళాశాల లేక పైచదువులకు నోచుకోక విద్యను మధ్యలోనే వదిలేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి జూనియర్, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని సాధన సమితి కన్వీనర్ ఈశ్వరయ్య వివరించారు. అనంతరం కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజోళి మండల ప్రజలు, కాలేజీ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు

ఉండవెల్లి, జనవరి 27: అలంపూర్ పర్యటనకు వచ్చిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వివిధవర్గాల ప్రజలు వినతులు సమర్పించారు. మారమునగాలలోని కృష్ణానదిలో ప్రమాదవశాస్తు మునిగి మృతిచెందిన రెండు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను అందించాలని, అలంపూర్ పురపాలికలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలకు ఏడు నెలలుగా జీతాలు చెల్లించడంలేదని పేర్కొన్నారు.

ధాన్యం బస్తాల తరలింపు పరిశీలన

కొత్తకోట, జనవరి 27: మండలంలోని ఇసాన్ ట్రేడర్స్ రైస్ మిల్లులో సీజ్ చేసిన వరి ధాన్యం బస్తాలను అధికారులు వారం రోజులుగా జిల్లాలోని ఇతర మిల్లులకు తరలిస్తుండగా శనివారం జేసీ తిరుపతిరావు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనాథ్, తాసీల్దార్ బాల్‌రెడ్డి, డీటీ నందికిషోర్ పరిశీలించారు.

ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి పూజలు

అయిజ, జనవరి 27: మండలంలోని ఉత్తనూర్‌లో ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మిరపలో నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవాలి

అయిజ, జనవరి 27: రైతులు మిరప పండించే క్రమంలో నాణ్యతా ప్రమాణాలు పెంచుకుంటే అధిక ధర పలుకుతుందని జీవాగ్రో కంపెనీ డీవీఎస్ సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో రైతులకు మిర్చి పంట దిగుబడి, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. జీవాగ్రో తయారు చేసిన ఆర్మచూరను వినియోగించడంతో మిరప పంటలో నాణ్యతా ప్రమాణాలు పెరుగుతాయని, మిరప పంట కోత తర్వాత నాణ్యత పెరగాలంటే ముందుగానే ఆర్మచూర ఉపయోగించడం వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆర్మచూర వాడిన మిరప పంటకు, ఉపయోగించని మిరప పంటకు తేడా ఉంటుందన్నారు. రైతులు మిర్చి నాణ్యత, రంగు, బరువు తదితర అంశాలను వివరించారు ఆర్మచూర వినియోగించిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హరికృష్ణ, నరేశ్, డీలర్లు రమేశ్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులతో వెట్టిచాకిరీ

- సోషల్ మీడియాలో వైరల్
- పనులు నిలిపి వేసిన మున్సిపల్ అధికారులు

అమరచింత, జనవరి 27 : బిల్లులు డ్రా చేసుకునేందుకు మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌ఖాజా పారిశుధ్య కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నాడనే వార్త శనివారం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మున్సిపల్ అధికారులు తాగునీటి పైప్‌లైన్ పనులను నిలిపి వేసిన ఘటన అమరచింత పట్టణంలో చోటు చేసుకున్నది. పట్టణంలోని తొమ్మిదోవార్డులో తాగునీటి పైప్‌లైన్ కోసం తీయాల్సిన గుంతలను కూలీలతో కాకుండా మున్సిపల్ కమిషనర్ పారిశుధ్య కార్మికులతో చేయిస్తూ బిల్లులు డ్రా చేసుకునేందుకు చూస్తున్నాడని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మున్సిపాల్ అధికారులు పనులను నిలిపివేశారు. ఈవిషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివారణ కోరగా కాలనీలో కొంతమంది ఇండ్లకు తాగునీరు అంద డం లేదని చెప్పడంతో 50 మీటర్ల వరకు పైప్‌లైన్ పనులు అవసరం ఉందని, ఆ పనులకు టెండర్ వేయడం కుదరదని అందుకే సిబ్బందితో చేయిస్తున్నామని వివరణ ఇచ్చారు.

మార్మోగిన గోవిందనామస్మరణ

మల్దకల్, జనవరి 27 : ఆదిశిలా క్షేత్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తుల గోవిందనామస్మరణతో మార్మోగింది. ఉదయం స్వామివారికి అర్చకులు బిందెసేవా, పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. భక్తులు స్వామి వారికి దాసంగాలు పెట్టి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, అర్చకులు రవిచారి, మధుసూదన్‌చారి, రమేశ్‌చారి, బాబురావు, చంద్రశేఖర్ రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కొత్తకోట, జనవరి 27: మండలంలోని కనిమెట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ గాధం రాణి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని 7,8 వార్డుల్లో లోవోల్టేజీ సమస్య తలెత్తడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్

అయిజ, జనవరి 27: విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు హెచ్ఎం రాములు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయిలో జరిగే సైన్స్ టాలెంట్ టెస్ట్‌తో విద్యార్థులకు భవిష్యత్‌లో సైన్స్ కోర్సుల ఎంపికలో ఎంతో కీలకం కానుందన్నారు. 8,9,10 తరగతులకు చెందిన తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 17 పాఠశాలలకు చెందిన 66మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రతిభను కనబర్చినట్లు హెచ్ఎం పేర్కొన్నారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో భూంపురం, జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చగా, ప్రైవేట్ పాఠశాల స్థాయిలో చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చెకుముకి పుస్తకాలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఫిబ్రవరి 24న, అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలస్థాయి చెకుముకి పోటీలు

పాన్‌గల్,జనవరి 27:మండలకేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకీ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రఘు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్‌లో మానవుడు ఎన్నో అద్భుత విజయాలు సాధిస్తున్నారని, చంద్రమండలం మీద నివాసం ఉండడానికి పరిశోధనలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్,రఘు, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్‌కుమార్, బాలస్వామి, శంకర్ నాయక్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు చెకుముకి పుస్తకాలు, సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న హెచ్ఎం రాములు

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మదనాపురం, జనవరి 27 : నర్సరీలో ఎదుగుతున్న ప్రతి మొక్కను సంరంక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం మండలంలోని శంకరమ్మపేట గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. బెడ్లలో విత్తనం మొలకెత్తకపోవడంతో వాటి స్థానంలో కొత్త విత్తనాలను వేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు సరైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో నాగేంద్రం, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీవో పుష్ప తదితరులు ఉన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జనవరి 27: నర్సరీల్లోని మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పట్టి సంరక్షించాలని ఎంపీడీవో అప్జల్ అన్నారు. శనివారం మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సరీల్లోని మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పట్టాలని నిర్వాహకులకు సూచించారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని సూచించారు. అదేవిధంగా పల్లె ప్రకృతి వనంతో పాటు గ్రామ పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కొత్తకోట, జనవరి 27: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల విజేతలకు శనివారం ఎమ్మార్సీ భవనం ఎంఈవో కృష్ణయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలను పెంపొందించేందుకు జన విజ్ఞాన వేధిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మండల స్థాయి విజేతలు వచ్చే నెల 3వ తేదిన నిర్వహించనున్న జిల్లా స్థాయి చెక్‌ముకి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు విభాగంలో నివేదిత పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్షుడు దేవిని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సత్యం, వెంకటేశ్, ధనుంజయ్‌గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పాన్‌గల్, జనవరి 27:మండలంలోని రేమద్దుల గ్రామానికి చెందిన పిట్టల కాశయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా తోటి స్నేహితులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కాశయ్య కుమార్తె పేరుపై పోస్టాఫీసులో రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

ప్రత్యేక విద్యా ప్రణాళికను ప్రకటించాలి

కేటీదొడ్డి, జనవరి 27 : జోగుళాంబ గద్వాల జిల్లాకు ప్రత్యేక విద్యా ప్రణాళికలను ప్రకటించాలని సోంపురం, మల్లాపురం తండా సర్పంచులు తిక్కన్న, శంకరమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సోంపురం, మల్లాపురంతండాల్లో ఎంపీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోంపురం గ్రామంలో 89 మంది, మల్లాపురంతండాలో 98 మంది విద్యార్థులు ఉండగా కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని ఇంకా పది మంది ఉపాధ్యాయులు అవసరం ఉందన్నారు. వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. అలాగే పాఠశాలలకు ప్రహారీ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లి, జనవరి 27: మండల కేంద్రంలోని పదోపటాలం సాయుధ చైతన్య పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నాగరాజు తండ్రి శేషయ్యశెట్టి శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వీరివెంట భాస్కర్‌రెడ్డి, యువరాజు, లక్ష్మన్న, ఆంజనేయులు, ఈరన్న, బీచుపల్లి ఉన్నారు.

మండలస్థాయి పోటీల్లో ప్రతిభ

గద్వాల రూరల్, జనవరి 27: జిల్లా కేంద్రంలోని మాస్టల్ మైండ్స్ పాఠశాల లో శనివారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో విశిష్ట నోబుల్ స్కూల్ విద్యార్థులు మనోజ్ఞ, కృష్ణవంశీ, ఇన్సాన్, విష్ణువర్ధన్ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుం